# సత్యనారాయణవ్రతం

శ్రీ సి. రామచంద్రరావు

ఎందులో మోహనరావు తల్లడిల్లిపోవలసినంత కారణం నాకు కనిపించలేదు సీనిగాడిలో ఏదో కొంతమార్పు కనిపించినమాట నిజమే తాతగారింటికి వెళ్లివచ్చాక వాడు కొంచెం మొండిగా ప్రవర్తిస్తున్నాడు నన్నడిగితే అది సహజమే అంటాను బంధువులలో తల్లిదండ్రులలాగా పిల్లల్ని అదుపాజ్ఞలలో పెట్టేవాళ్లెవరుంటారు? అది కాకపోయినా ఇంటిదగ్గిరలాగా కట్టుదిట్టాలలో వుంచడానికే అయితే సరదాగా ఎక్కడో బంధువులింటికి పంపడ మెందుకు? నాలుగు రోజులపాటు కుర్రవెధవలు ఆడుకుని వస్తారనే కదా! అక్కడినుంచివచ్చిన మొదటి రెండుమూడు రోజులు పెంకిగా ప్రవర్తిస్తే ప్రవర్తించవచ్చు మళ్లీ నాలుగో నాడు మామూలే ఆ పంతులి మొట్టికాయలూ, స్నేహితుల దెబ్బలాటలూ, అమ్మచిరాకూ, నాన్న కోపం, అన్నయ్య బెదరింపులూ, అక్కయ్య చాడీలూ - పాతవాటన్నిటికి ఎప్పటిలాగే అలవాటుపడిపోతారు ఎన్నిసార్లు చెప్పినా ఇంత చిన్న విషయాన్ని అర్థంచేసుకోడు మా మోహనరావు అలా మథనపడుతూ కూర్చుంటేనే అతనికి బాగుంటుందేమో మరి!

మోహనరావు స్వశక్తిమీద పైకివచ్చిన మనిషి ఆ వుద్యోగం, బంగళా, కారూ, భార్యా, పిల్లలూ తన శక్తిసామర్థ్యాలకి కానుకలని అతని నమ్మకం అంగుకనే తన ప్రయోజకత్వం తలుచుకున్నప్పుడతనికి చెప్పలేనంత ఆనందం ముఖ్యంగా పిల్లల్ని చూసుకున్నప్పుడు మహా గర్వం అతను చిన్నప్పుడు నీచంగా పెరిగాడు తల్లిగాని తండ్రిగాని అతనిగురించి అట్టే శ్రద్ధ తీసుకోలేదు వాళ్ళకి విసుగ్గా ఉన్నప్పుడల్లా రెండు దెబ్బలు కొట్టి ఊరుకునేవారు ఎందుకు కొట్టేరో ఏమిటో అతని కర్థమయేదీ కాదు వాళ్లు చెప్పేవారూ కాదు ఇన్ని కష్టాల్లో పెరిగినా అతని కెక్కడో అదృష్టముండి ఇంతటివాడు కాగలిగాడు ఇప్పుడు తనకీ పిల్లలున్నారు అయితే వాళ్లంత నికృష్టజీవితం గడప నవసరం లేదు నిజానికి అతనెంత నిర్లక్ష్యంగా పెంచబడ్డాడో అతని పిల్లలంత జాగ్రత్తగా పెంచబడుతున్నారు. వాళ్ళనెంత కట్టుబాటులో వుంచగలిగాడు! ఒక్క వెధవా ఎప్పుడైనా పెంకితనంచేసి ఎరుగునా? ఈ మధ్యనే సీనిగాడు పెంకిఘటంగా మారాడనుకోండి అయినా దాంట్లో వాడి తప్పు లేదు తాతగారే ఎక్కడిలేని గారాబంపెట్టి చెడిపేశారువాడిని అందుచేతనే పంపనంటే పంపనన్నాడతను, మంకుపట్టుపట్టి తీసుకువెళ్లారు ఫలితంగా వాడిలా తయారయ్యాడు ఇంతవరకూ అతని పిల్లలు అబద్ధాలాడడం, వీధులంట తిరగడం ఎరగరు అసలు వాళ్ళ నాన్న చెప్పితేనే కాని కుర్రవెధవలు గుమ్మం దాటరుకదా! బడికి నాన్నతోటే కార్లో వెళతారు సాయంత్రం నాన్నతోటే తిరిగి వస్తారు వాళ్లింటికి కావలసినంత తోట వుంది దాంట్లో ఎంతసేపైనా ఆడుకోవచ్చు ఇంక బళ్ళో ఆడుకోవలసిన అవసర మేముంది? వాళ్ళు నలుగురు పిల్లలు నలుగురికంటే ఎక్కువెందరు కావాలి ఆటకి? అంచేత వాళ్ళింటికి ఆడుకోడానికి చుట్టుపక్కల పిల్లలెవ్వరూ రారు అంతగా కావలిస్తే వాళ్ల నాన్న ఉండనే వున్నాడు పిల్లలతో ఆడడమంటే సరదా అతనికి అసలు ఇలా ఆడుతూ పాడుతూనే తన జీవిత వేదాంతాన్ని అర్థమయ్యేలాగ చిన్న వెధవలకి నూరిపోశాడు మోహనరావు తెలివైనవాళ్లు కాబట్టి వాళ్ళకి ఇట్టే పట్టుబడిపోయింది ఇప్పుడు వాళ్ళ నడకలోనూ పలుకులోనూ కూడా మోహనరావు కనిపిస్తూవుంటాడు వాళ్లకి తెలియకుండానే వాళ్ళు తండ్రికిష్టమైనవాటిని గ్రహించడం, అయిష్టమైనవాటిని ప్లేగులాగా చూడడం నేర్చుకున్నారు

నిజానికి ఇంత జాగ్రత్తతో పెరిగిన సీనిగాడు వారంరోజులు తాతగారింటిదగ్గిర గడిపేసరికి పూర్తిగా మారిపోయాడంటే నేను మొదట్లో నమ్మలేకపోయాను వాడక్కడ స్వేచ్ఛగా సంచరించాడట వాడి నదుపుపెట్టేవాళ్లు లేకపోయారు దానికి తోడు వాడి మామ ఒకడున్నాడు ఆరితేరిన ఘటం వాడితో తెగతిరిగి సిగరెట్లు కాల్చడందగ్గిరనుంచి జేబులు తడవడం వరకూ నేర్చుకున్నాడట ఇంకొక విశేషమేమిటంటే, వాడింటికొచ్చేటప్పుడు, ఈ దుర్బుద్ధులతోపాటు కామెరామీద వ్యామోహాన్ని కూడా తెచ్చుకున్నాడు మొదటిసారిగా కామెరాని వాడు మామదగ్గిర చూశాడట అప్పటినుంచీ వాడికి దానిమీదే వుంది ఇంటకొచ్చి తన కొక కామెరా కొనిపెట్టమని తల్లిని వేపేశాడు కాని మోహనరావు పడనియ్యలేదు పిల్లలేదైనా కొనమని అడగడం అతనికి కొత్తగానూ విచిత్రంగానూ కనిపించింది దానికి తోడు ఎప్పుడూ లేనిది తిరగడం అల్లరి చెయ్యడం ప్రారంభించాడు సీనిగాడు వాడి గుణం మారకుండావుండి కామెరా కొనమని అడిగితే మోహనరావేం చేసేవాడో తెలియదు కాని ఇప్పుడుమాత్రం వాడి కోరికని బలంగా అణిచేశాడు

సీనిగాడు మళ్ళీ కామెరామాట ఎత్తలేదు దొంగతనం, సిగరెట్లుకాల్చడం, తిరగడంకూడా మానేశాడు కాని వాడి, అల్లరిమాత్రం తగ్గలేదు ఏవో చిల్లర కొంటి పనులు చేస్తూనే వున్నాడు తండ్రి ఇంతకుముందు వాడిని కొట్టి ఎరగడు ఇప్పుడు రోజూ ఒకసారయినా చెయ్యిచేసుకోక తప్పడంలేదు చివరికి విసుగెత్తి వాడి అల్లరి చూసీ చూడనట్టు నటిద్దామని ప్రయత్నించాడు కూడాను కాని ఇప్పుడు సీనిగాడు చాటుగా అల్లరి చెయ్యడం మానేశాడు ఏం చేసినా తండ్రికి ప్రత్యక్షంగా కనిపించేటట్టు చేసేవాడు వీడి ప్రవర్తన నాకాశ్చర్యం వేసింది చిన్నపిల్లలు తల్లిదండ్రుల చాటుగా తప్పుపనులు చెయ్యడం నే నెరుగుదును కాని ఈ వెధవలాగ తప్పుపని చేసి అది తండ్రికి తెలిసేదాకా పాకులాడడం నేనెక్కడా వినలేదు చూడగా సీనిగాడికి దెబ్బలు తినడం, తిట్లుతినడం యిష్టంలాగా కనిపించింది దెబ్బలు తిన్నప్పుడు వాడు ఏడవకపోలేదు కాని అదే పనిచేసి మళ్లా ఒక గంటలోనే తండ్రిముందు ప్రత్యక్షమవడం మానలేదు తండ్రి శిక్షించినప్పుడు వాడికో అదోకవిధమైన తృప్తికలుగుతుందేమో మరి!

(47-వ పేజీ చూడండి)

# సత్యనారాయణ వ్రతం

(8-వ పేజీ తరువాయి)

సీనిగాడిలో ఈమార్పు మోహనరావుని మరీ కలవరపరిచింది ఒకప్పుడతను వాడిని చూసుకుని గర్వపడ్డాడు వాడు ముద్దుగా మాట్లాడినప్పుడు, వాడు క్లాసులో మొదటగా పాసయినప్పుడు, అంతా తన శిక్షణ ప్రభావమేనని సంతోషించాడు ఇప్పుడు వాడు బండగా మారినప్పుడు, తన చెయ్యి దానిలో వుందని ఆమోదించే ధైర్యం లేకపోయిం దతనికి

సీనిగాడిని దార్లో పెట్టడానికి మోహనరావెన్నివిధాలైనా ప్రయత్నించాడు కాని వాడిలో చెప్పుకోదగ్గ మార్పేమీ కనిపించలేదు ఈవాళ కార్లో సోఫాలు కత్తిరించడం మానేస్తే రేపు డ్రాయింగు రూములోవి కత్తిరించేవాడు, ఈవాళ తమ్ముళ్ళని కొట్టడం మానేస్తే రేపు పనిమనుషులని కొట్టేవాడు వీడితో ఏంచెయ్యాలో తెలియక బాధపడుతున్న మోహనరావుకి భార్య పూర్వపువిషయం ఒకటి జ్ఞాపకం చేసింది నాలుగయిదేళ్ళ క్రితం సీనుకి - అప్పుడు వాడికి ఏడెనిమిదేళ్లుంటాయేమో - పెద్ద జబ్బుచేసి ప్రాణాలమీద కొచ్చింది జబ్బు తగ్గి పిల్లాడు కులాసాగా వుంటే సత్యనారాయణవ్రతం చేస్తానని మొక్కుకుంది తల్లి సీను జబ్బుతగ్గింది కాని వ్రతం చెయ్యడం పడలేదు దానికి ముఖ్యకారణం మొక్కుసంగతి భర్తతో చెప్పడానికి సీనుతల్లి జంకింది దానికితోడు సీను జబ్బుతగ్గిన పదిరోజులకే బదిలీఅయిపోయి మోహనరావు కుటుంబాన్ని తీసుకుని ఉత్తరదేశం వెళ్లిపోయాడు మళ్లీ సత్యనారాయణస్వామిని తలుచుకునే అవసరం కలగకపోవడంవల్ల ఇంటియిల్లాలు కూడా ఆ విషయం మర్చిపోయిందనే చెప్పొచ్చు అప్పటి కిప్పుడు ఆవిడ కా పాతవిషయం జ్ఞాపకం వచ్చింది స్వామి కాగ్రహం వొచ్చిఉంటుందనీ, అందువల్లనే పండంటి పిల్లాడి కిటువంటి బుద్ధులు పుడుతున్నాయనీ వాపోయిం దావిడ

మోహనరావు వ్రతానికి ఎలా ఒప్పుకోగలిగాడో నా కిప్పటికీ అర్థంకాదు దేవుడిపేరు విన్నప్పుడతను చేసే రభస నా కనుభవం వుంది కాపురానికి వచ్చిన కొత్తలో భార్యని ముప్పతిప్పలూ పెట్టాడు ఆవిడ ఆచారంగల కుటుంబంలో పుట్టడంవల్ల మొదటినుంచీ పూజాపునస్కారాలకి అలవాటు పడివుంది అటువంటి మనిషిని అకస్మాత్తుగా, పెళ్ళయిన తక్షణం, ఆ అలవాట్లు మరిచిపో అంటే ఎలా సాధ్యమవుతుంది? కొంచెం ఓపికపట్టవయ్యా నెమ్మదిమీద ఆవిడే నిన్ననుసరించి పోతుందన్నాను దానికి శిక్షగా మూఢనమ్మకాలమీద పెద్దప్రసంగం వినవలసివచ్చింది అతని దృష్టిలో చిన్నపిల్లలకీ తల్లిదండ్రులకీ మధ్యవుండే సంబంధానికీ, పెద్దవాళ్ళకీ, దేవుడికీ మధ్య వుండే సంబంధానికీ తేడా ఏమీ లేదు చిన్నపిల్లలు చేతకాని సమయంలో తల్లితండ్రుల అండజేరడానికి ప్రయత్నిస్తారు, పెద్దవాళ్లు క్లిష్టసమయాల్లో దేవుడి అండజేరడానికి ప్రయత్నిస్తారు తల్లితండ్రులు సర్వజ్ఞులనీ, వాళ్లు చెయ్యలేని పనిలేదనీ చిన్నపిల్లల నమ్మకం దేవుడు సర్వజ్ఞుడనీ అతను చెయ్యలేని పనిలేదనీ పెద్దవాళ్ల నమ్మకం, తల్లితండ్రుల కిష్టమైన పనిచేస్తేనేకాని వాళ్ళ ప్రేమ లభించదని చిన్నపిల్లల అభిప్రాయం, దేవుడి కిష్టమైన పనులు చేస్తేనేకాని అతని ఆశ్రయం లభించదని పెద్దవాళ్ళ అభిప్రాయం చిన్నపిల్లలలో అవయవబలం లేకపోవడంవల్ల దానిని ఊహాకందనంతగా తల్లిదండ్రులలో ఆపాదించుకుని వాళ్ళ సహాయం తమకుందిగదా అని తృప్తిపడతారు, పెద్దవాళ్ళలో నైతికబలం చాలక, దానిని ఊహాకందనంతగా దేవుడిలో ఆపాదించుకుని అతని సహాయం తమకుందిగదా అని తృప్తిపడతారు నిజానికి చిన్నపిల్లలు తల్లితండ్రులలో చూచే గుణాలూ, పెద్దవాళ్లు దేవుడిలో చూచే గుణాలూ కూడా వాళ్లు కల్పించుకున్నవే అయినా కల్పనల్ని వాళ్లు నిజాలుగా నమ్ముతారు నమ్మనినాడు వాళ్ళకి జీవితంలో విశ్వాసం నశించిపోతుంది ఇది ముప్పాతిక మూఢ వంతుల జనానికి వర్తిస్తుంది తక్కిన ఒకవంతూ మాత్రమే చిన్నతనంలో ఊహాలతో కట్టుకున్న ఈ గూళ్ళనుంచి బయటపడగలుగుతారు తన భార్య ఆ నాలుగోవంతుకి చెందాలని మోహనరావు ఆశ మరి ఇన్ని భావాలున్నవాడివి మొదటే పిల్ల ఎటువంటిదో చూసి చేసుకోలేకపోయావా అని అడిగాను మనదేశంలో తన అభిప్రాయాలున్న పిల్లలు వెదికినా కనిపించరనీ పెళ్ళయిన తరవాత బాగుచేసుకోవలసిందేననీ జవాబిచ్చాడు అయితే భార్యని మార్చడమతనికి పూర్తిగా సాధ్యంకాలేదు బాహాటంగా ఆవిడ భర్త నెదిరించకపోయినా చాటుమాటుగా పూజలు సాగించడం మాత్రం మానలేదు చేసేదిలేక, మూర్ఖురాలనీ, తను పట్టిన కుందేలికి మూడే కాళ్లంటుందనీ అనుకుని సమాధానపడేవాడు మోహనరావు అతని ధోరణి వింటున్నప్పుడు నా కొక అనుమానం కలుగుతూండేది చిన్నతనంనుంచి తనలో జీర్ణించిపోయిన సంస్కారాన్ని విడిచిపెట్టలేదని ఆవిడని మూర్ఖురాలని తిడుతున్నాడే, మరి వయస్సులో తనకి కలిగిన నమ్మకాలని ఆవిడమీద రుద్దడానికి ప్రయత్నించినప్పుడు తను మూర్ఖంగా ప్రవర్తిస్తున్నాడని అతని కనిపిస్తుందా అని

ఆ రోజుబలమనండి, పిల్లాడు బాగుపడతాడంటే ఏం చెయ్యడానికైనా మోహనరావు సిద్ధపడ్డాడనండి, ఎంత రాద్ధాంతం చేసి అయితేనే అతను వ్రతం చెయ్యడానికి ఒప్పుకున్నాడు సీనిగాడు మాత్రం దాన్ని జయప్రదంగా సాగనియ్యలేదు పురోహితుడికి పెట్టిన దక్షిణ డబ్బులు దొంగతనం చేశాడు ఏంరా ఇటువంటిపని చేశావంటే కామెరా కొనుక్కోడానికన్నాడు నిజానికి వాడు చేసినపనికి నేనంత ఆశ్చర్యపోలేదు కుర్రవెధవకి కామెరామీద మనసు పోయింది. ఎంత అడిగినా కొనిపెట్టకపోతే చేతి కందిన డబ్బు దొబ్బక ఏంచేస్తాడు? కొంచెం మందలిస్తే పోయేదానికి తల్లిదండ్రు లిద్దరూ కూడా మనసులు పాడుచేసుకుని కూర్చున్నారు దేవుడికి మహాపచారం జరిగిందని తల్లిగోల పక్కఊళ్లో సత్యనారాయణస్వామిగుడి వుంది వెంటనే పిల్లాడిని అక్కడికి పంపించి శాంతి చేయిస్తేగాని కీడు పోదని పట్టుపట్టి కూర్చుం దావిడ. మోహనరావు ససేమిరా వీల్లే దన్నాడు. దేవుడికి జరిగిన అపచారం అతన్ని బాధపెట్టలేదు తన సంతానం పైవాళ్ళముందు కించపడింది ఇంతకాలం ఊళ్ళోవాళ్లకి తన పిల్లలమీద మంచి అభిప్రాయం దానికి


## బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిష్టర్డు)

### తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా సువాసనగల 'మహామోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరకు వెంట్రుకలను నల్లగాపుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును ఉన్మాదము తలనొప్పి" వగైరా జబ్బులరానీయదు జ్ఞాపకశక్తి'ని కంటి చూపును వృద్ధిచేయును కొద్దిగా నెరిసివుంటే ఒక సీసా రూ 2 8-0 3 సీసాలు రూ 6-8 0 సగము నెరిసివుంటే ఒకసీసా రూ 3 8-0 3 సీసాలు రూ 9/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రూ 5/- 3 సీసాలు రూ 12/- ఇది పని చేయదని నిరూపించిన రూ 500/-

INDRA LABORATORIES


No 795/3 P O Begusar ai(Monghyr.

కారణం తను కుర్రాళ్ళ కిచ్చిన శిక్షణ ఉన్నట్టుండి ఇప్పుడీ వెధవ ఇటువంటి పని చేశాడు పురోహితుడి మూలంగా ఊరంతా పాకిపోతుం దీ వార్త అతని ఒంటిమీద తేళ్లూ జెర్రులూ పాకినట్టయింది ఆనాళ అతను సీనిగాడిని కొట్టిన దెబ్బలు అన్నీ యిన్నీ కాదు పిల్లాడిని గుడికి పంపాలని అడ్డుపడ్డ తల్లిని సహితం కొట్టేడా కోపంలో ఈసారి గుడికి పంపడంమాట ఎత్తితే తల్లినీ పిల్లాడినీ కూడా ఇంట్లోనుంచి గెంటేస్తానన్నాడు

ఆ రాత్రి సీనుకి కొంచెం జ్వరం తగలడంతో వాడి తల్లి మనస్సు పరిపరి విధాలా పోయింది ఆవిడకి చిన్నతనపు రోజులు జ్ఞాపకానికి వచ్చాయి తను పెద్దమనిషి అయిన కొత్తలో ఊరంతా అమ్మవారు పోసేసింది. అందరూ ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని శక్తికి జాతర చేయించారు ఒక్క నారాయణమాత్రం వీటిల్లో తనకి నమ్మకంలేదని పట్నంలో డాక్టరుచేత ఇంటిల్లిపాదికీ విరుగుడుమందు ఇప్పించాడు అమ్మవారికి ఆగ్రహం వచ్చి అయిదోనాడే నారాయణ పెదకొడుకుని పొట్టన పెట్టుకుంది చాకలి సీతాయి బ్రతుకు కూడా అలాగే అయింది పాపం చాకలిపేటలో వెంకటేశ్వరఆలయం కడుతూ వాడినీ కొద్దో గొప్పో ఇమ్మని అడిగారు తిండికి లేందే ఆలయా లేవిటి? దేవుడూ లేడు గీవుడూ లేడు పొమ్మన్నాడు వాడు రెండేళ్లు తిరక్కముందే వాడి తల్లీ, పెళ్లాం యిద్దరూ పోయారు

ఎప్పుడూ లేంది ఆనాడు మొగుడితో దెబ్బలాటపెట్టుకుని కూర్చుం దావిడ ఇంతకుముం దెన్నోసార్లు మోహనరావు ఆవిడ నమ్మకాల మీద దాడి తీశాడు, ఆవిడకి పవిత్రమైన వాటిని నీచపరిచాడు అయినా ఆవి డంత కష్టపెట్టకోలేదు కాని ఇప్పుడు కొడుకు క్షేమానికీ తన నమ్మకాలకీ ఏదో సంబంధం కనిపించిం దావిడకి ఆవిడ వాదంలో బలమంతా వినికిడి కథలమీదనే ఆధారపడి వున్నప్పటికీ, దానిలో ఆవిడకున్న విశ్వాసం నేను చూడగలిగాను మోహనరావు మాత్రం ఆవిడ బాధని అర్థంచేసుకోలేకపోయాడు దేవుడిని హేళన చెయ్యడానికి అతని కింకొక అవకాశం చిక్కినట్టయింది కుర్రాడికి ఒళ్ళు అలవపడంవల్ల తగిలిన స్వల్పజ్వరానికి ఇవన్నీ ఊహించుకు కూర్చోడం మతాన్ని నల్లమందులాగ ఉపయోగించుకునే తన భార్యలాంటి అసమర్థుల లక్షణం అన్నాడు దీనికితోడు ఇంకొక సవాలు కూడా చేశాడు తను భార్య చెప్పిన కథలన్నీ నిజాలే అయితే గుడికి వెళ్ళనందుకు దేవుడు సీనుగాడి జ్వరం తగ్గనియ్యకూడదన్నాడు

సీను జ్వరం మర్నాటికి తగ్గకపోగా మరీ ఎక్కువై పోయింది జాగ్రత్తగా వుండాలన్నాక డాక్టరు మోహనరావుకి ఎన్నో సందేహాలు కలిగాయి దేవుడు కాని దేవుడి స్థానంలో మానవాతీతమైన ఒక శక్తి గాని లేకుంటే జీవితానికర్థమే లేదనిపించి అతనికి భయంవేసింది వెంటనే సీనుని గుడికి తీసుకువెళతానని కూర్చున్నాడు ఇంత జ్వరంలో పిల్లాడిని కదపడం భావ్యం కాదయ్యా అంటే వినకుండా కారుకి కబురుచేశాడు ఏక్సిలు విరిగిపోయిందని బదులుగా జవాబిచ్చాడు డ్రైవరు క్రితం రోజు సీనూ తల్లీ సత్యనారాయణస్వామి గుడికి వెళ్ళివస్తూంటేగా దార్లో కారు ఏక్సిలు విరిగిపోయిందట ! ★



Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press 7 Thambu Chetty St Madras